www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 26 జులై 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

## గున్నేపల్లి అగ్రహారంలో ఓటర్ల సర్వే

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం గున్నేపల్లి అగ్రహారం లో మంగళవారం ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రాము, విఆర్ఒ వరలక్ష్మి, టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకుడు పొలమూరు ధర్మ పాల్, బూత్ కన్వీనర్ విత్తనాల ప్రసాద్, దిగుమర్తి సుబ్రమణ్యం, పెద్దిరెడ్డి రామకృష్ణ, పేరాబత్తుల నాగభూషణం, ఆకుల సత్తిబాబు, నాగబత్తుల బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటర్‌వెరిఫికేషన్‌లో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

# 'మణిపూర్' దమనకాండపై నిరసన

- దోషులను కఠినంగా శిక్షించాలి
- ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

ప్రజాశక్తి -యంత్రాంగం

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అమానవీయ ఘటనలపై ఎపిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనేస్తూ ప్రజా, విద్యార్థి, మహిళ, ఉపాధ్యాయ, రైతు, వామపక్ష సంఘాలు మంగళవారం నిరసన తెలిపాయి. వివరాలు ఇవి..

**అమలాపురం** మణిపూర్ లో జరుగుతున్న సంఘటనలపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడి మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించాలని హింసకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రజా, విద్యార్థి, మహిళ, ఉపాధ్యాయ, రైతు, వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం గడియార స్తంభం సెంటర్లో నిరసన తెలిపారు. మణిపూర్ బాధితులకు అండగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. మణిపూర్ మహిళలకు రక్షణ కల్పించాలని మణిపూర్ ముఖ్యమంత్రి ప్రధాని మోడీ వెంటనే రాజీనామా చేయాలని ప్రజా సంఘాల నాయకులు, యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ సమాజమంతా తలదించుకునేలా మణిపూర్ లో దారుణమైన సంఘటనలు మతోన్మాదులు సృష్టిస్తున్నారని అన్నారు. మణిపూర్లో మతోన్మాదులు సష్టిస్తున్న మారణకాండను అరికట్టాలని మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించాలని మణిపూర్ ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు .బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా నిలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక నాయకులు శ్రీవల్లి, పవన్, రవి, ముత్యాల శ్రీనివాసరావు, ఏడిద రాజేష్, పోరాకుల సంఘం నాయకులు జిల్లెల్ల మనోహర్, అమలదాసు బాబురావు, విద్యార్థి సంఘ నాయకులు రేవు తిరుపతిరావు, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, రైతు సంఘాల సమన్వయ కమిటీ నాయకులు అయితాబత్తుల ఉమా మహేశ్వరరావు, రైతు కూలీ సంఘం నాయకులు కొండా దుర్గారావు మహిళా సంఘం నాయకులు కోంకి రాజమణి, బొంతు రమణ ఉపాధ్యాయ సంఘం నాయకులు జ్యోతి బస్సు, శిరీష, శె ట్టుబత్తుల తులసిరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ జ్యోతి బసు, జిల్లా అధ్యక్షులు పెంకె వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దుర్గాప్రసాద్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్స్ కె. శంకర్ , కె. ప్రణీత్ సాయి, బి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళలపై జరిగిన సామూహిక అత్యాచారాలకి నిరసనగా ఆ రాష్ట్ర సిఎం రాజీనామా చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం రాజోలు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పీతల రామచంద్రరావు మాట్లాడుతూ మణిపూర్ ఘటనలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రజలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ బి.మురళీ ముక్తేశ్వరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరామమూర్తి, శ్రీరాములు, అంగన్ వాడీలు సుజాత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** మణిపూర్ లో దారుణాలను అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలోతహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా వినత పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తక్షణం మాణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ మండల సిఐటియు అధ్యక్షులు నిమ్మకాయల వెంకటేష్, కార్యదర్శి జి.బేబీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, పాము బాలయ్య, దొమ్మేటి వీర రాఘవులు, లక్ష్మణరావు, వీర్రాజు, చెట్ల గాలి దేవుడు, ఉంద్రుర్తి జాన్సన్, ఉంద్రుర్తి బాలకష్ణ, గంటి శ్రీనివాస్, మహిళాలు జి. హైమావతి, జి అనంతలక్ష్మి, వి.గంగా భవాని తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** మణిపూర్ లో జరిగిన అమానవీయ సంఘటకు నిరశనను తెలియజేస్తూ వారిని కఠినం గా శిక్షించాలని కోరుతూ బాధిత మహిళలకు మద్దతుగా మంగళవారం ఇంటర్నేషనల్ దళిత్ జర్నలిస్ట్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో కాట్రేనికోన తహసీల్దార్ కార్యాలయం నందు నిరసన తెలియజేసి అనంతరం తహసీల్దార్ వి వి వి సత్యనారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. రవీంద్ర నాథ్, జె.శ్రీనివాస్, అయితాబత్తుల శ్రీనివాస్ పండుబాబు, బడుగు శ్రీనివాస్, గెల్లా రాజేంద్ర ప్రసాద్, బీర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి ,పాల్గొన్న ప్రజా, వ్యవసాయ, ఉపాధ్యాయ సంఘాలనాయకులు తదితరులు

ముమ్మిడివరంలోసిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రంఅందజేస్తున్ననాయకులు

రాజోల్లో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

## తగ్గుతున్న వరద ప్రవాహం

ప్రజాశక్తి-రాజోలు

గోదావరి ఎగువ ప్రాంతాల్లో గోదావరి తగ్గుముఖం పట్టడంతో ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద వరద ఉధతి తగ్గింది. దీంతో దిగువన వశిష్ఠ, గౌతమి, వద్ధగౌతమి, వైనతేయ నదీపాయల్లో వరద కాస్త శాంతించి నెమ్మదిగా తగ్గుముఖం పట్టింది. గత మూడు రోజులుగా వరద నీళ్లు లంకలో రహదారులపై ప్రవహిస్తూ ప్రయాణికులకు, రైతులకు, పశువులకు ఇబ్బంది కలిగిస్తూ ఉంది.గోదావరి పరీవాహ ప్రాంతాలు వరద ముప్పు తప్పి, ముంపు నుంచి ఇపుడిపుడే బయటపడుతున్నాయి. దాదాపు నాలుగు రోజులుగా గోదావరి వరద కారణంగా పలు లంకలు, కుగ్రామాలు బురద మయంగా మారాయి. గోదావరి నది పరీవాహంలోని చాలా చోట్ల లంక తోటలు బురదకొట్టుకుపోయాయి. సుమారు పది వేల ఎకరాల విస్తీర్ణంలో తమల పాకు తోటలు, కూరగాయల తోటలకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనా వేశారు. పలు లంకల్లో జలదిగ్బంధమైన ప్రాంతాల్లో వరద నీరు లాగేయడంతో బురదమయంగా కన్పిస్తున్నాయి. ప్రధానంగా అరటి, కూరగాయల తోటలకు నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అఖండ గోదావరి ఎగువ లంక ప్రాంతాల్లోనూ, ఇటు కోనసీమలోనూ నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రాథమిక అంచనాలు రూపొందించనున్నారు.

### పల్లపు ప్రాంతాలు జలమయం

**ఆత్రేయపురం** గ్రామాలలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పల్లపు ప్రాంతాలని జలమయ్యాయి. మండల కేంద్రం పోస్ట్ ఆఫీస్ వీధి, కుమ్మరిపేట, వెలిచేరు ఎస్‌సి కాలనీ, వాడపల్లి బండారు కాలనీ, ర్యాలీ 80 నెంబర్ కాలనీ ముంపునకు గురయ్యాయి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షాకాలం వస్తే చాలు కొద్దిపాటి వర్షానికి రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి పాలకులు మాత్రం రోడ్డును అభివద్ధి చేస్తానని ఇచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి

రాజోలు వద్ద తగ్గిన వరద ఉధృతి

### అద్దంకి వారి లంకలో పర్యటించిన అధికారులు

**కపిలేశ్వరపురం** వరదల నేపథ్యంలో మండలంలోని అద్దంకి వారి లంకలో మంగళవారం తహశీల్దార్ కె.సూర్యారావు, ఎంపిడిఒ ఎం.రామకష్ణారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వారు లంక గ్రామాల్లోని పల్లపు ప్రాంతాల్లో వరద పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో వారు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులతో వరద పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,తదితర అంశాలపై, సమీక్ష నిర్వహించారు. వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాతి గవరయ్య, వైస్ ఎంపిపి సాకా శ్రీనివాస్, విఆర్ఒ స్వామినాయుడు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన జగనన్న కాలనీ

ప్రజాశక్తి-మండపేట

పేద ప్రజలకు శాశ్వత గహ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండలంలోని ద్వారపూడి శివారు వేములపల్లిలో జగనన్న కాలనీ గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నీట మునిగింది. ఇళ్ల ఫౌండేషన్ చుట్టూ నీరు నిలిచిపోవడంతో నిర్మాణ పనులకు ఆటంకంగా మారిందని గహ నిర్మాణదారులు చెబుతున్నారు. జగనన్న కాలనీలో వర్షం నీరు పోయే మార్గం లేక నీరు నిలిచిపోయి చెరువులను తలపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

కాలనీలో నిలిచిన నీరు

## సిఎం పర్యటన 31కి వాయిదా

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో రాబోయే రోజుల్లో కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనలు చేసిన నేపథ్యంలో ఈనెల 28న అమలాపురంలో జరగవలసిన సిఎం జగన్ పర్యటన వాయిదా పడినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.. ముఖ్యమంత్రి పర్యటన ఈనెల 31న ఉండవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థులకు అందజేస్తున్న దృశ్యం

## పరుపులు, దిండ్లు పంపిణీ

ప్రజాశక్తి-రాజోలు

మలికిపురం విశ్వేశ్వ రాయపురంలోని డిస్ప్రింగ్ చిల్డ్రన్స్ హోమ్ లో విద్యార్థులకు స్థానిక పాస్టర్ తాడి సూర్యం బాబు,ఝాన్సీ(లైబ్రేరియన్) దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకొని రూ.65వేలు విలువచేసే పరుపులు,తల దిండ్లు మంగళవారం ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో డేస్ప్రింగ్ చిల్డ్రన్స్ హోమ్ అధినేత ఎస్.ఆదాము, తాడి ప్రిన్స్ మోజెస్, తాడి జీవన్ కుమార్, ఎస్.మోజస్, కారుపల్లి ఏసురత్నం, ఓగూరి శ్యాం బాబు, హాస్టల్ వార్డెన్ గంగాధర్ రావు, కొంబత్తుల శ్రీనివాస్, భాస్కర్ మధు తదితరులు పాల్గొన్నారు.

### కార్టూ'నిజం'



గంజాయి కేపిటల్‌గా రాష్ట్రం

## 'జగనన్న సురక్ష'లో ధ్రువీకరణ పత్రాల అందజేత

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో మంగళవారం పలుచోట్ల జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని అర్హులకు ధృవపత్రాలు అందజేశారు. వివరాలు ఇవి..

**రామచంద్రపురం** అర్హులందరికీ సంక్షేమ పథకాలుఅందించాలనే ఉద్దేశంతో సిఎం జగన్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ అన్నారు. మంగళవారం వెల్ల గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు కంచుమర్తి బాబురావు,గ్రామ సర్పంచ్ సూరిబాబు స్థానిక ప్రజాప్రతినిధులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** అర్హులందరికీ పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నట్లు ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం ఆత్రేయపురం రైతు విశ్రాంతి భవనం వద్ద సర్పంచ్ గడ్డం సుధా అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని అర్హులైన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అర్హులైన అందరికీ మంచి చేసి, సంక్షేమ క్యాలెండర్ ప్రకారము అందరికీ సకాలంలో పథకాలను అవసరమైన ధవపత్రాలను అందించే కార్యక్రమమే ఈ జగనన్న సురక్ష అని వివరించారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఒక లక్షా పదమూడు వేల ధవపత్రాలను కేవలం నెలరోజుల వ్యవధిలో అర్హులకు అందించామనీ తెలియజేశారు. కార్యక్రమములో జెడ్‌పిటిసి సభ్యుడు సాయిబాబా, ఎంపిపి అన్నపూర్ణ, ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ డివిఎస్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం, ప్రజా సమస్యలను పరిష్కరించడం, విద్యార్థులకు, అన్ని వర్గాలకు ప్రయోజనకరంగా 11రకాల సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి అన్నారు. జి.మూలపొలం సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు, స్థానిక సర్పంచ్ మందపాటి విజయలక్ష్మి, భైరవస్వామి, కాటం సత్తిరాజు, మోర్త చిన్న, రేవు అప్పారావు, గుత్తాల మురళీ, వడ్డి లోవరాజు, గిడ్డి ఆనందరావు, తహశీల్దార్ ఝాన్సీ లక్ష్మి కుమారి పాల్గొన్నారు.

వెల్లలో ధృవపత్రాలుఅందజేస్తున్న మంత్రి వేణు,పాల్గొన్న ఎంపిపి భవానితదితరులు

మంటలు అదుపు చేసిన ఒఎన్‌జిసి ఫైర్ సిబ్బంది

## ఒఎన్‌జిసి బోరు నుంచి గ్యాస్ మంటలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎన్.కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రాఘవులపేటలో మంగళవారం రైతు కడియం భైరవస్వామి కి చెందిన చెరువుల గట్టుపై ఒఎన్‌జి సి బోరు నుంచి గ్యాస్ వెదజల్లి సుమారు నాలుగైదు అడుగుల ఎత్తువరకు మంటలు ఎగిసిపడడంతో స్థానికులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ జె.వెంకటేశ్వరి, ఎస్ఐ జి.వెంకటేశ్వరరావులు ఒఎన్‌జిసి, వేదాంత, కెయిర్న్ ఎనర్జీ అధికారులకు సమాచారం ఇచ్చి ఘటనా స్థలానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న ఒఎన్‌జిసి ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని రసాయనాలు వెదజల్లి గ్యాస్ మంటలను అదుపు చేశారు. ఇటువంటి సంఘటనలు అమరావతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మంత్రి దృష్టికి పలు సమస్యలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మంత్రి వేణు దృష్టి పలు సమస్యలను తీసువచ్చారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్‌బికె కేంద్రాల ద్వారా సిఎంఆర్ ధాన్యం కొనుగోలు చేపట్టకపోవడంతో రైతులంతా తీవ్రంగా నష్టపోయారని వెల్ల ఎంపిటిసి సభ్యుడు చిక్కాల స్వామి కాపు అన్నారు. దీనికి మంత్రి సమాధానం చెబుతూ సిఎంఆర్ లో ధాన్యం కొనుగోలు చేయకపోతే అప్పుడే తన దష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరించే వాడినని వివరించారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రాల్లో ఎరువుల కొరత ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని తోటపేట ఎంపిటిసి అల్లం నాగ సంధ్య, వెంకటాయపాలెం ఎంపిటిసి కె.వెంకటేశ్వరి, వెల్ల 2 ఎంపిటిసి మంచం దేవిలు మంత్రిని ప్రశ్నించారు రోడ్లకు నిధులు మంజూరయ్యే అని త్వరలోనే నిర్మాణాలు చేపడతారని ఆయన వివరించారు అదేవిధంగా రైతులంతా ఈ కేవైసీ చేయించుకునేలా వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నీడి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ తేజేశ్వరరావు, ఇన్చార్జ్ ఎంపిడిఒ సలాట్ రాజు, విద్యుత్ శాఖ ఎఇ యేసు రాజు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

ఢిల్లీ లో కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న భారతి

## బిసి యువసేన జిల్లా మహిళా అధ్యక్షురాలిగా భారతి

ప్రజాశక్తి-అంబాజీపేట

జిల్లా బిసి యువసేన మహిళా అధ్యక్షురాలుగా అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామానికి చెందిన యువ నాయకురాలు మట్టపర్తి భారతి ని నియమిస్తూ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ఆర్.కష్ణయ్య మంగళవారం ఢిల్లీలో నియామక పత్రం అందించారు. పార్లమెంటులో మహిళా బిల్లు ఆమోదించాలంటూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో జిల్లా నుంచి ఆమె పాల్గొనడం అభినందనీయమని కష్ణయ్య ప్రశంసించారు. బిసిల సంక్షేమం కోసం యువసేనలో అవగాహన కల్పించి వారిని మరింత ప్రోత్సహించేలా కషి చేయాలని భారతి కి సూచించారు. ఉద్యమంలో పాల్గొన్న తన ఉత్సాహాన్ని చూసి జాతీయ అధ్యక్షులు జిల్లా అధ్యక్షురాలిగా తనను నియమించడం పట్ల ఆయనకు ఆమె కతజ్ఞతాభినందనలు తెలిపారు.

## అనధికార ఆక్వా చెరువులను తొలగించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్.యానాం అయితాబత్తులవారి పేటలో అనధికార ఆక్వా చెరువులను తొలగించాలని కలెక్టర్ ఆదేశాలు అమలు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలంటూ ఆ గ్రామస్తులు మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు .గ్రామంలో ఆక్వా జోన్ కు అనుమతి లేని దళిత ప్రజల నివాస గృహాలకు, అంగన్ వాడి కేంద్రాన్ని ఆనుకుని అనధికార రొయ్యల చెరువులను సాగు చేస్తున్నారని అన్నారు. దీనివలన చెరువుల్లో ఉపయోగించే రసాయన పదార్థాల వల్ల ప్రజలు చిన్నపిల్లలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని మంచినీళ్లు కలుషితమవుతున్నాయని వాపోయారు. అనధికార ఆక్వా చెరువులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో నవుండ్రు ఆనంద్, ముత్యాలు,ఎన్. శ్రీనివాస్,మహాలక్ష్మి, మోకాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్, గ్రూప్ పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-మామిడి కుదురు

నిరుద్యోగ ఎస్‌సి, ఎస్‌టి మరియు ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులకు ఎపి స్టడీ సర్కిల్ విజయవాడలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఎస్‌సి వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ అధికారి బి.విజయభారతి మంగళవారం ఒక ప్రక్కనలో తెలిపారు డిగ్రీ పూర్తి చేసి రూ.ఆరు లక్షల లోపు ఆదాయ పరిమితి గల అభ్యర్థులు ఆగస్టు 5 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు

## రైతు ప్రయోజనాల కోసం ఇ-క్రాప్

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికై పలు విప్లవాత్మకమైన కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని దీనిలో భాగంగా రైతు ప్రయోజనాలను కాపాడే దిశగా ఖరీఫ్, రబీ పంటలను ఇక్రాప్ బుకింగ్ చేస్తోందని జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసుబాబు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ సి. హరికిరణ్ అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఖరీఫ్ 2023 సీజన్ సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ వైయస్సార్ యంత్ర సేవా పథకం, యంత్ర సేవ యాప్ వినియోగం, డ్రోన్ శిక్షణ, ప్రధాన మంత్రి కిసాన్ సంబంధించి ఇకెవైసి అదేంటిఫికేషన్, ఆధార్ సీడింగ్ విత్ బ్యాంక్ అకౌంట్, 2023 ఖరీఫ్ సీజన్ సంబంధించి ఎరువుల సరఫరా అందుబాటు, రైతు భరోసా కేంద్రాలలో ఎరువుల నిల్వలు స్థితిగతులు, రబీ 2022- 24 ఎరువుల ఔట్లెట్స్ తనిఖీ నివేదికలు సమర్పణ, ఇంటర్నల్ తనిఖీ బందాల నివేదికలు సమర్పణ, నానో యూరియా పరిస్థితులు, వైయస్సార్ రైతు భరోసాకేంద్రంలో నెలవారీ పత్రిక చందాలు చెల్లింపు, రైతు భరోసా కేంద్ర భవన నిర్మాణాల స్థితిగతులు తదితర అంశాలపై వివిధ జిల్లాలకు చెందిన వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి వ్యవసాయ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఖరీఫ్ రబీ పంట కాలాల్లో తప్పనిసరిగా ఇక్రాప్ కార్యక్రమంలో రైతులు వేసిన పంటలను నమోదుపక్కాగా ఖచ్చితత్వంలో నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ ఉద్యానవన అంతర పంటలు నమోదు చేయునపుడు అంతర పంటలు వేసిన పంటలు నిష్పత్తి క్రమంలోనే పంట పేరు నమోదు చేయాలన్నారు.ఉద్యాన పంటల నందు అంతర పంటలుగా ఉంటే వేసిన రెండు పంటలకు పూర్తి విస్తీర్ణం నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు, వెంకట రామారావు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహనులకు ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి కేటాయించాలి

ప్రజాశక్తి-అంబాజీపేట

కుమ్మరి శాలివాహనులకు రాష్ట్రంలో ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సి సీట్లు కేటాయించాలని స్థానిక సంస్థల ఎన్నికలలో నామినేటెడ్ పదవులు అవకాశం కల్పించాలని సిఎం జగన్‌ని కోరుతూ రాష్ట్ర కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం సమావేశం మంగళవారం తీర్మానించింది. మాచవరం శాలివాహన భవనంలో గౌరవ అధ్యక్షులు మానేపల్లి వీరబ్రహ్మం అధ్యక్షతన జిల్లాకుమ్మరి శా లివాహన సంక్షేమ సంఘం సమావేశం జరిగింది ప్రతి 50 ఏళ్ళు నిండిన కుమ్మరి కి రూ.5000 పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. దాదాపు 18 లక్షలు జనాభా కలిగి ఉన్నామన్నారు. మట్టితో పనిచేసే మాకు కుండలు, పెంకులు, మట్టి,పుల్ల వాటిపై ఏవిధమైన మైనింగ్ టాక్స్ లు లేకుండా ఆదుకోవాలని, మాకు గతంలో ఉన్న 1076 జిఒనిఇంప్రూవ్‌మెంట్ చేయాలని కోరుతూ తీర్మానించారు.

## ఏటిగట్ల పటిష్టతకు చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఎగుమన కురుస్తున్న వర్షాలకు గౌతమి వశిష్ట నదులు ఉదతంగా ప్రవహిస్తున్న దశ్య ఏటిగట్ల పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపిడిఒ నాతి బుజ్జి పేర్కొన్నారు మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లు, ఇంజి నీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శు లతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రస్తుతము వరదలు విపరీతముగా వచ్చు చున్న కారణముగా ఏటిగట్లను పరిశీలించి ఎక్కడైనా బలహీనముగా ఉంటే సమా చారము మండల స్థాయి అధికారులకు వెంటనే తెలియజేయలన్నారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యంపై దష్టి సారించాల న్నారు. సచివాలయ భవ నాల నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాతి బుజ్జి, మండల విద్యాశాఖా ధికారి పి.ప్రసాదరావు, ఎఇ ఆర్‌డబ్ల్యూఎస్ వై.శ్రీధర్, హౌసింగ్ ఎఇ వి.వెంకట రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు మరియు , ఎ.ఎన్.యం.లు ఉన్నారు.

సాయం అందజేస్తున్న జనసేన నేత శ్రీనివాస్

## బాధితులకు జనసేన బాసట

ప్రజాశక్తి-ఆలమూరు

అనునిత్యం బాధిత కుటుంబాలకు బాసటగా నిలిస్తూ ఓదార్పు ఇచ్చే దిశగా జనసేన అడుగులు వేస్తోందని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ అన్నారు. చెముడులంక ఎస్‌సి పేటలో ముత్తాబత్తుల వీర్రాజు, ముత్తాబత్తుల చిన్న వారితోపాటు తమ్ముళ్లు వెంకన్న, శ్రీను నివాసం ఉంటున్న ఇల్లు ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. అనుకోకుండా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో తాటాకు ఇల్లు దగ్ధమైన విషయం విదితమే.

ఈ క్రమంలో దాదాపు రూ. లక్షల రూపాయలు ఆస్తి నష్టం సంభవించింది. విషయం తెలుసుకున్న జనసేన నేతలతో ఆయన మంగళవారం వచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని, 25 కేజీల బియ్యం చొప్పున వారికి కుటుంబానికి ఇచ్చి ధైర్యం చెప్పారు. జనసేన పార్టీ మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడుతమ్మన భాస్కర్రావు, నాయకులు బొక్క ఆదినారాయణ, నాగిరెడ్డి శ్రీనివాస్, తమ్మన ఏసు, పేరపు చిన్న, కొత్తపల్లి నగేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారడం వాస్తవం కాదు

## వివాదాలను ఇక్కడితో ఆపేద్దాం.
## విలేకర్ల సమావేశవంలో ఎంపీ బోస్ వెల్లడి

ప్రజాశక్తి-రామచంద్రపురం

తాను పార్టీ మారుతున్నానని, జనసేన పార్టీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ స్పష్టం చేశారు. ఇటీవల మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాజ్యసభ సభ్యుడు పిల్లి బోస్‌కు మధ్య వివాదాలు తారా స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో తాను స్వతంత్రంగా అయినా పోటీ చేస్తానని బోసు స్పష్టం చేశారు. దీంతో మంగళవారం ఉదయం టిడిపి నాయకులు ఆయన్ని కలిశారు. అలాగే బోసు జనసేనలో చేరుతారంటూ వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అధిష్టాం నుంచి ఆయనకు కబురు వచ్చింది. దీంతో కుమారుడిని తీసుకుని బోస్ తాడేపల్లికి పయనమయ్యారు. అక్కడ సిఎంతో సమావేశం కావాల్సి ఉన్నా చివరి నిమిషంలో రీజినల్ కో-ఆర్డినేటర్ మిథున్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలిసింది. అనంతరం రామచంద్రపురానికి తిరిగి చేరుకున్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడారు. మిథున్‌రెడ్డితో ఇక్కడ పరిస్థితులపై చర్చించామని తెలిపారు. ఈ వివాదాన్ని ఇంకా పెద్దది చేయవద్దని పార్టీ నాయకులు కోరారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రెండు రోజులుగా సీఎం సర్వే నిర్వహిస్తున్నారని సర్వే ప్రకారం సీటు కేటాయిస్తారని తెలిపినట్టు చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఈ వివాదాన్ని ఇక్కడితో ఆపేద్దాం అంటూ ఆయన విలేకరుల సమావేశాన్ని ముగించారు.

# ప్రజల భద్రతకు కట్టుబడి ఉంటాం

## ఒఎన్‌జిసి రాజమండ్రి అసెట్ మేనేజర్ అమిత్‌నారాయణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రజల భద్రతకు ఒఎన్‌జిసి ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఒఎన్‌జిసి రాజమండ్రి అసెట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అసెట్ మేనేజర్ అమిత్‌నారాయణ తెలిపారు. ఉప్పలగుప్తం మండలం ఎస్.కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రాఘవులుపేట గ్రామంలో గ్యాస్‌పైపులైను నుంచి ఎగసి పడిన మంటలను గోపవరం జిజిఎస్ ఇన్‌స్టాలేషన్‌కు చెందిన ఒఎన్‌జిసి బృందం విజయవంతంగా ఆర్పేసిందన్నారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కొత్తపల్లి పంచాయతీలోని రాఘవులు పేటలో మంటలు సంభవించాయని సమాచారం అందుకున్న ఒఎన్‌జిసి వెంటనే స్పందించి మంటలను ఆర్పేసిందన్నారు. ఆ ప్రాంతం గుండా ఒఎన్‌జిసి చమురు, గ్యాస్ బావులు, పైపులైన్లు లేవన్నారు. వ్యవసాయ అవసరాల కోసం రైతులు తవ్విన పాత నీటి గొట్టపు బావి నుంచి మంటలు వ్యాపించాయని అనుమానిస్తున్నామన్నారు. ఈ ఏడాది జులై 15, శివకోడు గ్రామంలోనూ ఇదే విధమైన సంఘటన జరిగిందన్నారు.

## ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ కేంద్రాన్ని వికలాంగ బాలల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ ప్రభాకరశర్మ సూచించారు. మంగళవారం భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ సేవలను భవిత కేంద్రంలో ఉచితంగా అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అపర్ణ, భవిత కేంద్రం ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో పోలీసులు

**ఏలేశ్వరం :** కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఏలేశ్వరం పోలీసులు మంగళవారం వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. వివిధ ఆసుపత్రుల్లో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు అందించారు. అనాథాశ్రమం పిల్లలకు పెన్నులు, పుస్తకాలు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జువ్వెన వీర్రాజు, వైద్యులు, ఎఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మాణిక్యం, సిబ్బంది ఉన్నారు.

## అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**కాకినాడ :** ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో నమోదైన అర్జీలను సకాలంలో పరిష్కారించాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు కలెక్టర్ కృతికాశుక్లా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాల్లో వివిధ ప్రాంతాల నుంచి 13 మంది విద్య, ఉపాధి, భూ సర్వే, భూ సమస్యలు, డ్రెయినేజీ, సిసి రోడ్లు, వీధి లైట్లు, గ్రామాల్లో లే-అవుట్ల క్రమబద్ధీకరణ వంటి సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 18004253077కు ఫోన్ చేసి నేరుగా తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి నేరుగా సమస్యలను తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఫోన్ ద్వారా తెలియజేసిన 13 అర్జీలను నమోదు చేసి సంబంధిత శాఖల అధికారులకు బదలాయించామన్నారు. వీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సేవా తత్పరత అవసరం

**ఏలేశ్వరం :** విద్యతో పాటూ సేవా తత్పరత కలిగి ఉండాలని ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.సునీత విద్యార్థులకు సూచించారు. బికాం రెండో సంవత్సరం విద్యార్థులు కళాశాలకు అవసరమైన సీలింగ్ ఫ్యాన్లను వారి పాకెట్ మనీతో కొనుగోలు చేసి బహూకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. యువత చెడు వ్యసనాల వైపు మరలకుండా సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. మిగిలిన విద్యార్థులూ వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎస్‌పికి 8 ఫిర్యాదులు

**కాకినాడ కార్పొరేషన్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ నిర్వహించిన డయల్ యువర్ ఎస్‌పికి 8 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కాలర్‌తో ఎస్‌పి స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత వ్యవధిలో సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఐదు వారాల్లో అందిన 80 ఫిర్యాదుల్లో 51 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పెద్దాపురం :** పట్టణ పరిధిలోని 8,10,11 వార్డుల పరిధిలో రూ 17.5 లక్షలతో నిర్మించే అభివృద్ధి పనులకు మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఇంజినీరింగ్ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్య భాస్కరరావు, కట్టా రాజబాబు, కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ, మున్సిపల్ డిఇఇ ఆదినారాయణరావు, అసిస్టెంట్ ఇంజినీర్ కృష్ణ జీవప్రసాద్, వైసిపి నాయకులు బలుసు భీమరాజు, చింతా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ధనవృద్ధి పాలసీల ప్రచార వాహనం ప్రారంభం

**పిఠాపురం :** ఎల్‌ఐసి వారి ధన వృద్ధి పాలసీల ప్రచార వాహనాన్ని బ్రాంచ్ మేనేజర్ ఎస్.రాముచౌహన్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ధన వద్ధి పాలసీల కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో అన్ని గ్రామాల ప్రజలు ధన వృద్ధి పాలసీలను వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ కుమార్, ఏజెంట్లు, పాలసీదారులు పాల్గొన్నారు.

## ఆంధ్ర కేసరి పార్కు సుందరీకరణకు చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక జెఎన్.రోడ్డులోని ఆంధ్రకేసరి పార్కును అన్ని వసతులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని ఇంజనీరింగు అధికారులను కమిషనర్ దినేష్‌కుమార్ అదేశించారు. ఈ పార్కులో ఉన్న చెట్లను తొలగించకుండా, వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, కూర్చోవడానికి బెంచీలు, నాలుగు ఫుడ్ ఔట్‌లెట్లను, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. పార్క్ పేరు అర్థం పట్టేలా, ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని కూడా ప్రతిష్టాపిస్తామన్నారు. స్థానికులు, వాకర్స్ మరియు వెల్ఫేర్ అసోసియేషన్‌తో చర్చించి సలహాలు సూచనలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఎస్ఇ జి.పాండురంగారావు, ఇఇ శేషగిరిరావు, డిఇఇ ప్రకాశరావు తదితరులున్నారు.

## పొలంలోనే ఆగిన రైతు గుండె

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో మంగళవారం విషాద ఘటన చోటు చేసుకుంది. ఆరుగాలం శ్రమించే అన్నదాత గుండె పొలం పనులు చేస్తుండగానే ఆగింది. యర్నగూడెం గ్రామానికి చెందిన రైతు గనుసులు వెంకటేశ్వరరావు(67) ఎప్పటిలానే ఉదయం పొలానికి వెళ్లాడు. పొలంలో ఆకుమడి తీస్తుండగా గుండెపోటు గురై అక్కడికక్కడే కుప్పకూలాడు. అక్కడ ఉన్న స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

## ఆదిత్య ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక ర్యాలీ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం గోరింటలో పొగాకు వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. పొగాకు వల్ల కలుగు అనర్థాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్ మాట్లాడారు. ప్రతి సంవత్సరం 7 లక్షల మందికిపైగా పొగాకు వల్ల చనిపోతున్నారు. పొగాకు వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.శృతి, అధ్యాపకులు డాక్టర్ కె.రామకృష్ణ, బి.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్డుపై కూలిన చెట్టు తొలగింపు

ప్రజాశక్తి -కరప

వర్షాల కారణంగా కరప మండలం నడకుదురులో రోడ్డుపై విరిగి పడినచెట్టుతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అటుగా వస్తున్న కాకినాడ రూరల్ సిఐ వి.శ్రీనివాసరావు దీన్ని గమనించి కరప పోలీసులకు సమాచారం అందించారు. కరప నుంచి వచ్చిన పోలీస్ సిబ్బందికి సహాయంతో పడిన చెట్టుని స్వయంగా సిఐ తొలగించారు. ఈ కార్యక్రమంలో కరప ఎస్ఐ ఎన్.రామకష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

బిఎల్ఒలు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, జవాబుదారీ తనం తో ఇంటింటి సర్వే చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. మంగళవారం కొవ్వూరులో ఆర్‌డిఒతో కలిసి బిఎల్ఒలు ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి తేజ్ భరత్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ 2024 ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ప్రక్రియను క్షేత్ర స్థాయి లో పరిశీలించామన్నారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో చేర్పులు, తొలగింపులకు సంబంధించి బిఎల్ఒలు జవాబుదారీ తనం కలిగి ఉండాలన్నారు. ఒకే డోర్ నంబర్ పై 10కి మించి ఓటర్లు ఉంటే వాటిని పరిశీలన చేసి మార్పులు చేర్పులు ఉంటే సంబంధిత ఫారం లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అప్లోడ్ చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు ఆన్లైన్ ద్వారా ఓటరు నమోదు, తొలగింపు, మార్పులు చేర్పులు జరిగాలని బిఎల్ఒలను ఆదేశించారు. ఈ పర్యటన లో భాగంగా కొవ్వూరు మునిసిపాలిటీ పరిధి లో పోలింగ్ కేంద్రం 83 యువరాజ్ ఫంక్షన్ హాల్ ఎదురుగా వీధి, పిఎస్ నంబర్ 89 యానాది కాలనీ మరియు సత్యవతి నగర్ లో ఇంటింటికి బి ఎల్ వో వెళ్లి ఓటరు జాబితా ఎలా ధృవీకరణ చేస్తున్నారో పరిశీలన చేసిన జెసి పలు సూచనలు చేశారు. అనంతరం ధర్మవరం సచివాలయంలో రీసర్వే డేటా ఎంట్రీ వర్క్‌ను తనిఖీ చేశారు. రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సచివాలయం సిబ్బందిని జెసి ఆదేశించారు. జెసి వెంట ఆర్‌డిఒ ఎస్. మల్లిబాబు, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కొవ్వూరులో ఓటర్ల జాబితా సవరణప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా జెసి, ఆర్‌డిఒ

## కాండ్రేగులలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని కాండ్రేగుల గ్రామంలో ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. అనంతరం ఎంపిడిఒ వసంతకుమార్ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురికి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్తులూరి నాగబాబు, సర్పంచ్ బొదిరెడ్డి చక్రరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, వైసిపి నాయకులు డాక్టర్ ఒమ్మి రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు హారతులు పడుతున్న మహిళలు

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనసేన పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామిబాబు విమర్శించారు. వికె.రాయపురం గ్రామంలో ముంపునకు గురైన పంట పొలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. రైతులను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. సాగునీటి కాలువలు, డ్రెయిన్లలో పూడికతీత జరక్కపోవడంతో పంటలు ముంపునకు గురయ్యాయన్నారు. ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యమే ఈ ముంపునకు కారణమన్నారు. ముంపు కారణంగా ఎకరాకు రూ. 4వేలు చొప్పున రైతులు నష్టపోయారన్నారు. తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలన్నారు. లేకుంటే ఆందోళనకు దిగుతామన్నారు. ఆయన వెంట సుంకర కృష్ణవేణి, పిట్టా జానకి, సరోజ, బుచ్చిరాజు, శ్రీనివాస్ ఉన్నారు.

## కొత్తపల్లిలో కుండపోత

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

అల్పపీడనం ప్రభావంతో కొత్తపల్లి మండలంలో మంగళవారం సాయంత్రం కుండకపోత వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ మెయిన్ రోడ్డు, ఉప్పాడ రింగ్ రోడ్డు సమీపంలో వర్షపునీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. మరోపక్క సముద్రం అలలతో ఉవ్వెత్తి ఎగసి పడుతున్నాయి. ఎస్‌పిజిఎల్ సమీపంలో తీరం కోత గురి కావడంతో రక్షణ రాళ్లు రోడ్డుపైకి చేరాయి. పలువురు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. ఆగకుండా కురిసిన వర్షానికి చిరు వ్యాపారులు ఇబ్బందులకు గురయ్యారు

## ఒంటరి మహిళకు పోలీసుల రక్షణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఒంటరిగా ఉన్న మహిళకు పోలీసులు రక్షణగా నిలిచారు. ప్రత్తిపాడు మండలం చిన్నింపేటలో రాత్రి సమయంలో గుర్తు తెలియని మహిళ ఒంటరిగా దిక్కుతోచని స్థితిలో ఉందని పోలీసులకు సమచారం అందింది. దీంతో ప్రత్తిపాడు సర్కిల్ పోలీసు అధికారులు, సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని రక్షణగా నిలిచారు. సత్వరం స్పందించిన పోలీసులను ఎస్‌పి అభినందించారు. సోమవారం అర్ధరాత్రి దాటిన అనంతరం ఒంటిగంట సమయంలో ఊరు పేరు తెలియని ఒక మహిళ రోడ్డు పక్కన ఒంటరిగా పడుకుని ఉందని పోలీసులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. రాత్రి గస్తీలో ఉన్న ప్రత్తిపాడు సిఐ కె.కిషోర్‌బాబు, అన్నవరం అడిషనల్ ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు, సిబ్బంది తక్షణమే స్పందించి చిన్నింపేట గ్రామ హైవే జంక్షన్‌కు చేరుకుని మహిళను గుర్తించారు. ప్రత్తిపాడు దగ్గరలో ఉన్న వద్ధుల ఆశ్రమానికి తరలించారు. ఆమెకు దుస్తులు, ఆహారం అందించారు. మహిళ చత్తీస్‌గడ్‌కు చెందిన రీతు సాహూగా గుర్తించారు. వైద్యం కోసం ఆమెను జిజిహెచ్‌కు తరలించామని, బంధువులకు సమాచారం ఇచ్చామని తెలిపారు.

# నేరాలు ఘోరాలు

## బాలిక అదృశ్యం కేసులో డ్రైవర్ అరెస్ట

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

బాలిక అదృశ్యం కేసును రెండు గంటల్లో సామర్లకోట పోలీసులు ఛేధించారు. సోమవారం రాత్రి సామర్లకోట బ్రౌన్‌పేట గణేష్ కాలనీకి చెందిన 12 ఏళ్ల బాలిక అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. షాపు వద్దకు వెళ్లిన తన కుమార్తె కనిపించట్లేదని తల్లి సామర్లకోట పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎస్‌పి ఆదేశాల మేరకు రెండు బృందాలు బాలిక ఆచూకీ కోసం పట్టణం, పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టాయి. ఈ నేథ్యంలో పిఠాపురం రోడ్డులోని తంబురాడ గొయ్యి పుంతలో అనుమానాస్పదంగా ఉన్న ఆటోను పోలీసులు గుర్తించారు. ఆటోలో బాలిక ఉండటంతో డ్రైవర్ బొడ్డు నాగేశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు. బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. ఫిర్యాదు అందుకున్న గంటల వ్యవధిలో కేసును ఛేదించి బాలిక ఆచూకీ కనుగొన్న పోలిసులకు బాలిక బంధువులు, స్థానికులు అభినందనలు తెలిపారు. ఘటనపై నిందితునిపై పోక్సో కేసు నమోదు చేశామని సామర్లకోట సిఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

ప్రజాశక్తి ఆత్రేయపురం

ఉచ్చిలి సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని అంకంపాలెం గ్రామానికి చెందిన ఒంటరిపాటి వెంకటరమణ, తన తమ్ముడు దిలీప్‌తో రాజమహేంద్రవరం గైట్ కాలేజీకి బైకుపై వెళ్లాడు. తిరిగి అదే బైకుపై ఇంటికి పయనమయ్యారు. వారు ఉచ్చిలి గ్రామానికి వచ్చేసరికి అదుపుతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో వెంకటరమణ(20) అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన దిలీప్‌ను 108లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పాత నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - చాగల్లు

పలుకేసులతో సంబంధం ఉండి తప్పించుకు తిరుగుతున్న పాత నిందుడుల వల్లూరి సురేష్‌ను అరెస్టు చేశామని చాగల్లు ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ తెలిపారు. సురేష్ 2005లో తన భార్యను హింసించిన కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లాడు. అనంతరం కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా, చిరునామాలు మార్చుకుని 15 ఏళ్లుగా వేర్వేరు ఊర్లు తిరిగాడు. మంగళవారం నిందితుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామన్నారు. కోర్టు 14 రోజులు రిమాండ్ విధించిందని ఎస్ఐ తెలిపారు.

## అంతర్ జిల్లాల దొంగల ముఠా అరెస్టు

### రూ.50 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - మండపేట

ముగ్గురు సభ్యులు గల అంతర్ జిల్లాల దొంగల ముఠాను అదుపులోనికి తీసుకొని వారి నుంచి రూ.50 లక్షల విలువైన 614 గ్రాముల బంగారు నగలు, 5 కేజీల వెండి వస్తువులు, 4 మోటార్ సైకిళ్ళు, టివిని స్వాధీనం చేసుకున్నట్లు రామచంద్రపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది జులైలో స్థానిక శ్రీనగర్ కాలనీలోని మెర్ల వీర్రాజు కుటుంబం ఒడిశా వెళ్లింది. ఈ సమయంలో ఇంట్లోని లాకర్ పగుల గొట్టి బంగారం, వెండి వస్తువులతో పాటు టివి అపహరణకు గురైంది. దీంతో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెండు బృందాలుగా ఏర్పడి పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ నెల 24న ఆలమూరు రోడ్డులో వాహనాల తనిఖీ చేపడుతుండగా అనుమానా స్పదంగా ఉన్న గుంటూరు జిల్లాకు చెందిన రాయపాటి వెంకయ్య, కావాటి అంజయ్య, కుంభా సాంబశివరావులను అదుపులోకి తీసుకున్నారు. వారిని ప్రశ్నించగా మండపేట, ద్రాక్షరామం, రామచంద్రపురం, రావులపాలెం, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు, తాడేపల్లిగూడెంలో మొత్తం 17 ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. దర్యాప్తుకు సహకరించిన పోలీసులను డిఎస్‌పి అబినందించి నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ కె.శ్రీధర్‌కుమార్, ఎస్ఐలు ఎం.అశోక్, కోన అప్పారావు, సిబ్బంది సిహెచ్.ఏసుకుమార్, ఎన్.సతీష్ పాల్గొన్నారు.

## బైకు చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి - గండేపల్లి

మండల కేంద్రమైన గండేపల్లి గ్రామ శివారు బాబాయ్ హోటల్ వద్ద బైక చోరీ జరిగిందనే ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని ఎఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పెదవేగి మండలం బాపిరాజు గూడెం గ్రామానికి చెందిన సబ్జా రమేష్ తన హెచ్‌ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్‌పై మల్లేపల్లిలోని బంధువులు ఇంటికి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో గండేపల్లి శివారు బాబాయ్ హోటల్ వద్ద భోజనం కోసం ఆగాడు. బైకు హోటల్ బయట పార్క్ చేసి భోజనానికి వెళ్లాడు. తిరిగి వచ్చి చూసేసరికి బైకు మాయమైంది. దీంతో ఆయన పోలీసులను ఆశ్రయించాడు.

## హత్య కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి - పెద్దాపురం

శంఖవరం మండలం సిద్ధివానిపాలెంలో 2020 మే 28న జరిగిన హత్య కేసులో నేరం రుజువు కావడంతో పట్టెం వెంకన్నకు జీవిత ఖైదు, వేయి జరిమానా విధిస్తూ 7వ జిల్లా కోర్టు జడ్జి నికితఅరోరా తీర్పు నిచ్చారని పోలీసులు తెలిపారు. జరిమానా చెల్లించకపోతే మరో రెండు నెలలు జైలు శిక్ష విధించాలని పేర్కొన్నారు. తన భార్యతో వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో వెంకన్న అదే గ్రామానికి చెందిన తడుపులయ్యపై కత్తితో దాడి చేసి హత్య చేశాడు. అప్పటి అన్నవరం ఎస్ఐ ఆర్.మురళీమోహన్ కేసు నమోదు చేశారు. ప్రత్తిపాడు సిఐ ఎ.సన్యాసిరావు, జగ్గంపేట సిఐ వై.రాంబాబు, ప్రస్తుత ప్రత్తిపాడు సిఐ కె.కిషోర్‌బాబు విచారణ జరిపారు. నిందితుని కోర్టులో హాజరు పరిచారు.

# యానాం వార్తలు

## రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు డ్రీమ్స్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరిలో ఈనెల 23న నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ స్విమ్మింగ్ పోటీల్లో యానాం డ్రీమ్స్ ఫౌండేషన్ హై స్కూల్ విద్యార్థి ఎన్.అభిషేక్ విశేష ప్రతిభ కనబర్చాడని హెచ్‌ఎం జెసి.మేత్యు తెలిపారు. రాష్ట్ర సబ్ జూనియర్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ 50మీటర్లు, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో ద్వితీయ బహుమతి, 100 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో కాంస్య పతకాన్ని సాధించాడన్నారు. ఈ సందర్భంగా మంగళవారం చైర్మన్ శేరు వెంకటరమణ విద్యార్థి అభిషేక్ ను అభినందించారు.

పరిహారంపై ఆర్ఎఒతో సమీక్షిస్తున్న ఎంఎల్ఎ అశోక్

## వేట నష్టపరిహారంపై ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి - యానాం

ఒఎన్‌జిసి సంస్థ మత్స్యకారులకు అందించే వేట నష్టపరిహారంపై ఆర్ఎఒ మునిస్వామి, మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.గౌంతియ్యతో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ మంగళవారం సమీక్షించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ పక్క రాష్ట్రం ఆంధ్రాలో ఎటువంటి నిబంధనలు లేకుండా మత్స్యకారులకు వేట నష్ట పరిహారాన్ని ఎలా అందిస్తున్నారో అదేవిధంగా యానాంలో ఉన్న ప్రతి మత్స్యకారునికీ పరిహారం అందించాలన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆర్ఎఒను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మత్స్యకార పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## 27న నవోదయలో స్పోర్ట్స్ ఎగ్జిబిషన్ మీట్

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టకూరు జవహర్ నవోదయ విద్యాలయంలో ఈనెల 27న ఉదయం 10 గంటల నుంచి క్లస్టర్ లెవెల్ స్పోర్ట్స్ ఎగ్జిబిషన్ మీట్ 2023-24 జరుగనుంది. ముఖ్యఅతిథిగా యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, గౌరవ అతిథిగా ఆర్ఎఒ మునిస్వామి పాల్గొనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రిన్సిపల్ టివిఎస్.ప్రకాష్‌రావు, ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందించారు.

ఆహ్వాన పత్రికను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ అశోక్

IN THE COURT OF THE 4TH ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA
**I.A. No. 460/2022**
**O.S. No. 840/2022**
Between:
**Nimmagadda Bala Murali Krishna** ...Plaintiff
and
**Muddana Jyothi Kiran**
W/o. Arun Kumar, Aged 47 Years
Housewife, D.No. 58-11-30/A,
Bhupathivari Street, Valandhapeta,
Jagannaickpur, Kakinada. ...Defendant
పై నెంబరు కేసులో మరియు I.A.లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం పై నెంబరు కేసు మరియు I.A. 460/2022 **ది. 24-08-2023కు** వాయిదా అయ్యి ఉన్నది. ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కావలెను. అట్లు కానిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.
**A.V.CH.S.S. MURTHY**
**A. Satyavathi**
**A. Sidhvi Ramana Kashyap**
ADVOCATES
Kakinada Dt: 25-7-2023
D.No. 67-3-13/A, Ashok Nagar, KAKINADA. Cell: 9848338335

**పాస్‌పోర్టు పోయినది**
ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం పట్టణం, డో.నెం. 16-116 కాపురస్తురాలు షేక్ రజియ, భర్త: తానీషా వల్లీ అను నాయొక్క పాస్‌పోర్టు నెం. **X0660295,** ది.23-05-2023వ తేదీన మాయొక్క స్వగ్రామం ఏలేశ్వరం నుండి సామర్లకోట వెళ్లెందుకు ఏలేశ్వరం ఆర్టీసీ బస్సు స్టాండ్‌కు వెళ్ళగా నా బ్యాగు పోయినది. పోయిన బ్యాగు నందు నా పాస్‌పోర్టు కూడా కలదు. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.
**షేక్ రజియ**
**భర్త: తానిషా వల్లి, ఏలేశ్వరం.**
**సెల్: 70132 02392**

**పబ్లిక్ నోటీసు**
నా క్లయింట్ పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్ల కోట మండలం, వెంకటకృష్ణారాయపురం గ్రామం, మెయిన్‌వీధి, నియర్ పోస్టాఫీసు, డోర్ నెం. 3-229 రు కాపురస్తులు దేశినీడి విష్ణుచక్రం గారి కుమారుడు దేశినీడి సత్యం (వయస్సు 45 సం॥రంలు) గారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా,
ఇదివరలో తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట, డోర్ నెం. 14-4-12 రు కాపురస్తులు పాతర్ల (లేటు) వీరభద్రరావు గారి కుమారులు 1) పాతర్ల సత్యన్నారాయణ, 2) పాతర్ల లక్ష్మణరావు గార్ల తాలూకు ఆస్తి పాతర్ల వీర్రాఘవమ్మ అనే చిట్టమ్మ గార్ల వద్ద నుండి హక్కు విడుదల దస్తావేజును వ్రాయించుకుని సదరు దస్తావేజును శ్రీ సామర్లకోట సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 4186/2014 రుగా రిజిస్టరీ కాబడిన దస్తావేజు తాలూకు సామర్లకోట మండలం, సామర్లకోట సబ్-రిజిస్ట్రార్‌లో చేరిన సామర్లకోట మున్సిపాల్టీకి చెందిన జగ్గమ్మగారిపేట గ్రామం తాలూకు సర్వే నెం. 51 రుకు ప్రస్తుత సర్వే నెం. 53/1 ర్లులో పాత నెం. 14-5-11 రు కొత్త డోరు నెం. 14-4-12 (అసెస్మెంటు నెం. 1066003192), డోర్ నెం. 14-4-12/1 (అసెస్మెంటు నెం. 1066014804) ర్లుగా బంగాళా పెంకుటి ఇల్లు వగైరాలు అందుకు సంబంధించిన 463.50 చ॥గ॥ స్థిరాస్తిని నా క్లయింట్‌కు విక్రయించుటకు అంగీకరించినారు. నా క్లయింట్ సదరు ఆస్తిని కొనుగోలు చేయుటకు అంగీకరించినారు. కావున పై విషయముపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు, ఏవిధమైన లోపాయికార లావాదేవీలు ఉన్నా సదరు ఆస్తిపై ఎవరికైనా అభ్యంతరములు గానీ ఆక్షేపణలు గానీ ఉన్నా, ఎవరైనా వారసులు గానీ, హక్కుదారులు గానీ ఉన్నయెడల ది. 05-08-2023వ తేదీ లోపులో తగిన ఆధారములతో లిఖితపూర్వకముగా ఈ క్రింది అడ్రస్‌లోకి తెలుపగలరు. లేనియెడల మా క్లయింట్ సదరు ఆస్తిని నిర్వివాద నిష్పేచీ ఆస్తిగా భావించి తన పేరిట గానీ, తన వారి పేరిట గానీ క్రయం పొందెదరు. తదుపరి ఎట్టి క్లయిములు మా క్లయింట్‌ను బైండు చేయజాలవు. సదరు ఆస్తి పట్ల చెల్లనేరవు. పై ఆస్తి విషయముపై ఎటువంటి క్లయిములు చేసినను నా క్లయింట్‌కు ఎటువంటి బాధ్యత ఉండదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. నా క్లయింట్ సెల్ నెం. 99490 91380, 99495 58734.
**సూతి వెంకటేశ్వరరావు,** అడ్వకేట్
# 15-8-16, సామర్లకోట - 533440
కాకినాడ జిల్లా, సెల్: 99495 58734
సామర్లకోట,
ది. 24-07-2023.

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
**E.P. 15/2019, O.S. 50/2018**
Between:
శ్రీ బాలం వెంకటేశ్వరరావు ...DHr
AND
శ్రీ బండి ఆదినారాయణ, S/o. సోమన్న, హిందూ, వయస్సు 65 సం॥లు, కూలి, సా॥ బందపురం, దేవరపల్లి మండలం, KJCJC.
శ్రీ బండి సోమరాజు, S/o. ఆదినారాయణ, 39 సం॥లు, హిందూ, కూలి, సా॥ బందపురం, దేవరపల్లి మండలం, KJCJC. ...JDrs
యీ నెంబరు డిక్రీ బాకీ వసూలుగాను దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **ది. 22-08-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట వేలం జరుగును. కావలసిన వారు పాడుకొనవచ్చును.
షెడ్యూలు
పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు సబు డివిజన్, దేవరపల్లి మండలం, బందపురం Ac. 0-05 సెంట్లు స్థలమున్నూ, అందులోని బంగాళా పెంకుటిల్లునకు హద్దులు.
**తూర్పు:** సిమెంటు రోడ్డు. **దక్షిణం:** ఎం.ఆంజనేయులు యిల్లు. **పడమర:** సుంకర సత్యనారాయణ స్థలము. **ఉత్తరం:** బండి పద్దరాజు యిల్లు.
యీ హద్దుల మధ్య Ac. 0-05 సెంట్లు స్థలమున్నూ, అందులోని బంగాళా పెంకుటిల్లు, తలుపులు, కిటికీలు మరియు ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ మరియు కనెక్షన్‌తో సహా.
DHr Value: Rs. 1,50,000/-
Amina Value: Rs. 2,50,000/-
JDr Value ఏమియున్నూ యిచ్చియుండలేదు.
**గర్రే శ్రీనివాసరావు**
న్యాయవాది, కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
సెల్:9912211555
కొవ్వూరు
25-07-2023